

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , మంగళవారం 07-04-2026 సంపుటి :02 సంచిక : 164 పేజీలు :04 వెల : 3.00




# మేము పాలకులం కాదు సేవకులం

**ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**

ఆదిలాబాద్: జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్పిరి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు రేవంత్ రెడ్డి. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను

3 లో

# విద్యార్థినిపై ఆటోడ్రైవర్ అత్యాచారయత్నం

హైదరాబాద్ మహానగరంలో విద్యార్థినిపై అత్యాచారయత్నం జరిగింది. చిన్నారిని కిడ్నాప్ చేసి అత్యాచారయత్నం చేశాడు ఓ కామాంధుడు. గోల్కొండ ప్రాంతంలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్లేందుకు విద్యార్థిని(8) ఆటో ఎక్కింది.

3 లో



# పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన

3 లో




కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

# బీర్ల ధరలకు మళ్లీ రెక్కలు?


హైదరాబాద్, ఏప్రిల్ 6 : ఎక్కడో పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రభావం రాష్ట్రంలోని మందుబాబుల జేబులపై పడనుంది. అవును రాష్ట్రంలోని మద్యం ప్రియులపై ఈ వేసవిలో ధరల బాంబు పడబోతుంది.

3 లో



## అబద్ధపు ప్రచారానికి తెరలేపిన

# హంతకముఠా



- వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగేలా ప్లాన్
- ఆ తర్వాత అంతం చేసేలా గూడుపుఠాణి
- సహాకారం అందిస్తున్న పోలీస్ "జీవి"
- స్వంత పత్రిక, చానల్ పెట్టుకుని రాజకీయ
- పార్టీలో చేరిన తెలుసుకోలేకపోయిన ముఠా
- కుట్రను చేదించేందుకు ప్రయత్నాలు
- అసలు విషయం తెలియక
- అభాసుపాలవుతున్న పోలీసు"జీవి"
- పూర్తి వివరాలతో త్వరలోనే ప్రెస్ మీట్ నిర్వహిస్తా

## తెలంగాణ జీవగడ్డ ఎడిటర్ వెంకట్

**తెలంగాణ జీవగడ్డ, కరీంనగర్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వంలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలపై క్యూన్యూస్, శనార్తి తెలంగాణ వేధికగా వార్తలు రాసిన మోటపలుకుల వెంకట్ ను అంతం చేసేందుకు ప్రణాళికలు గోదావరి ఖని కేంద్రంగా జరుగుతున్నాయని సమాచారం. గత కొన్ని రోజులుగా రెండు ముఠాలు ఈ ప్రయత్నాలు కొనసాగిస్తూ, ముందుగా వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చి తర్వాత అంతం చేసేలా ప్రణాళికలు రూపొందాయని విశ్వసనీయ సమాచారం. ఇందుకు సంబందించి మోటపలుకుల వెంకట్ ప్రకటన విడుదల చేశారు. తాను గత మూడు నెలల క్రితం వరకు క్యూన్యూస్, శనార్తి తెలంగాణ పత్రికలో రిపోర్టర్, స్టాఫ్ రిపోర్టర్ పని చేయడం జరిగిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వ్యతిరేక కథకాలు రాయడంతో కొంత మందికి తాను టార్గెట్ గా మారానని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే క్యూన్యూస్ లో తీన్మార్ మల్లన్న లైవ్ రాకపోవడం, మల్లన్నకు క్యూన్యూస్ కు సంబందం లేదని తెలియడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లా బ్యూరోలు అందరు తీన్మార్ మల్లన్న మార్గంలో నడిచేందుకు రాజీనామా చేసి ఇతర పేపర్ చేరారు. తనకు అప్పటికే స్వంత పేపర్ ఉండటంతో పేపర్, చానల్ భాద్యతలు చూసుకుంటూ వస్తున్నానని అన్నారు.తర్వాత మల్లన్న ఆశయాలకు అణుగుణంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లో ఉన్నానని అన్నారు. ఈ క్రమంలోనే తనను హతమార్చేందుకు గోదావరిఖని పట్టణానికి చెందిన రౌడీషీటర్లు హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తనకు సమాచారం అందిందని తెలిపారు. ఇంతలో పాడయిపోయిన కార్ కు డబ్బుల చెల్లింపులో జరుగుతున్న సంఘటనను గోదావరిఖని ప్రాంతానికి చెందిన కొందరు ఉపయోగించుకుని ముందు తన పరువు, ప్రతిష్ట లను బజారులో పడేసిన తర్వాత హత్య చేయాలని పథకం పన్నారని తెలిపారు.ఈ కుట్రలో తన స్వంత ఊరు నుండి కొందరు సహకరిస్తున్నారని, కారు విషయం వాడుకుని తనను దెబ్బకొట్టాలని చూస్తున్న ముఠాకు కోరుట్ల ఎస్సై పరోక్షంగా సహకారం అందిస్తున్నాడని అన్నారు. ఇందుకు సంబందించిన కొంత ఎవిడెన్స్ తన దగ్గర ఉందని, దీనిపై త్వరలో డీజీపీ ని కలుస్తానని స్పష్టం చేశారు. ఇంత కుట్ర సైలెంట్ గా జరుగుతున్న క్రమంలో కొందరు నాపై ఈర్ష్య ఉన్నవారు వారికి సహాకారం అందిస్తున్నారని, నా పై ఫేక్ వార్తలు రాసిన వారు ఎంత తీసుకున్నారనేది త్వరలోనే వారి పేర్లతో సహా బయటపెడుతానని స్పష్టం చేశారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక


# విద్యార్థినిపై ఆటోడ్రైవర్ అత్యాచారయత్నం

హైదరాబాద్: మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వరకూ కామాంధులు ఎవ్వరినీ వదిలిపెట్టడం లేదు. అవకాశం దొరికితే చాలు కామవాంఛలు తీర్చుకునేందుకు తహతహలాడుతున్నారు. ప్రాణాలు తీసైనా సరే కోరికలు తీర్చుకునేందుకు వెనుకాడటం లేదు. చిన్నారులపైనా అఘాయిత్యాలు ఆగడం లేదు. నగరాలు, పట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా కామాంధులు రెచ్చిపోతున్నారు.తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్ మహానగరంలో చోటు చేసుకుంది. చిన్నారిని కిడ్నాప్ చేసి అత్యాచారయత్నం చేశాడు ఓ కామాంధుడు. గోల్కొండ ప్రాంతంలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్లేందుకు విద్యార్థిని(8) ఆటో ఎక్కింది. ఆమెకు మాయమాటలు చెప్పిన ఆటో డ్రైవర్.. గోల్కొండలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. చిన్నారి ఏడుపు గమనించిన యువకుడు మహ్మద్ ఫిరోజ్ అప్రమత్తమై ఆటో వద్దకు వెళ్లారు. కామాంధుడి నుంచి బాలికను కాపాడారు. దీంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.స్కూల్ ఐడీ కార్డు ద్వారా విద్యార్థిని తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం అందించారు ఫిరోజ్. అక్కడికి చేరుకున్న పోలీసులు బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని సలీంగా గుర్తించి అరెస్ట్ చేశారు. ఆటోను సీజ్ చేశారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ ధైర్యసాహసాలు ప్రదర్శించి చిన్నారిని కాపాడిన ఫిరోజ్‌ను సన్మానించారు. వేగంగా స్పందించిన కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్‌ను అభినందించారు.

## గ్యాస్ డెలివరీ బాయ్‌ను బెదిరించిన

# యూట్యూబర్స్ అరెస్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 6: విజిలెన్స్ అధికారులమంటూ బెదిరింపులకు పాల్పడిన యూట్యూబర్స్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజిలెన్స్ అధికారులమంటూ ఓ గ్యాస్ డెలివరీ బాయ్‌ను ముగ్గురు యూట్యూబర్లు బెదిరించారు. ఈ ఘటన ఫిల్మ్‌నగర్ పరిధిలోని ఎంఆర్సీ కమాన్ ప్రాంతంలో జరిగింది. గ్యాస్ డెలివరీ బాయ్ వద్దకు వెళ్లిన ముగ్గురు వ్యక్తులు తమను విజిలెన్స్ అధికారులమని పరిచయం చేసుకున్నారు. 'బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్లు అమ్ముతున్నావని మీ యజమానికి చెప్పి ఉద్యోగంలో నుంచి తీసివేయిస్తాం' అంటూ బెదిరించారు. రూ. 2 లక్షలు ఇవ్వాలంటూ ముగ్గురు డిమాండ్ చేశారు.భయాందోళనకు గురైన గ్యాస్ డెలివరీ బాయ్.. గ్యాస్ సిలిండర్ డెలివరీ ద్వారా సేకరించిన నగదును ఆ ముగ్గురికి ఇచ్చేశాడు. అనంతరం జరిగిన విషయాన్ని తన యజమానికి వివరించాడు. దీంతో ఈ ఘటనపై ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో యజమాని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. ముగ్గురు నిందితుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 23 వేల నగదును పోలీసులు రికవరీ చేశారు. మిగిలిన డబ్బు మరో వ్యక్తి వద్ద ఉందని నిందితులు వెల్లడించగా.. పరారీలో ఉన్న ఆ వ్యక్తిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.



# మేము పాలకులం కాదు సేవకులం



ఆదిలాబాద్: జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్పిరి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు రేవంత్ రెడ్డి. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా?. 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు.

# 6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు: రాహుల్



అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు.పుదుచ్చేరికి రాష్ట్ర హోదా, 6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు: రాహుల్ లాస్‌పేట్: అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ  హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకిలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు. అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవహారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహుల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# రాష్ట్రంలో పెరగనున్న మద్యం, బీర్ల ధరలు

హైదరాబాద్, ఏప్రిల్ 6 : ఎక్కడో పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రభావం రాష్ట్రంలోని మందుబాబుల జేబులపై పడనుంది. అవును రాష్ట్రంలోని మద్యం ప్రియులపై ఈ వేసవిలో ధరల బాంబు పడబోతుంది. మద్యంతోపాటు బీర్ల ధరలు మే నెలలో పెరిగే అవకాశం అధికంగా ఉంది. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులకు తోడు రాష్ట్రంలో మద్యం ధరల పెంపు గడువు ఇప్పటికే పూర్తవ్వడం ఇందుకు ప్రధాన కారణాలు. సాధారణంగా రాష్ట్రంలో ప్రతి రెండేళ్లకొకసారి మద్యం ధరలను సమీక్షిస్తారు. చివరిగా 2023 మే నెలలో ధరలను పెంచగా.. నిబంధనల ప్రకారం 2025 మే నెలలో మళ్లీ ధరలను సమీక్షించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ గడువు ఎప్పుడో ముగిసింది. మరోపక్క, యుద్ధం వల్ల అంతర్జాతీయంగా సహజ వాయువు (నేచురల్ గ్యాస్) సరఫరా వ్యవస్థ దెబ్బతినడంతో మద్యం సీసాల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. అలాగే సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడ్డాయి. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం.. సహజవాయువు కొరత వల్ల గాజు సీసా తయారీ యూనిట్లు ఉత్పత్తిని తగ్గించుకున్నాయి. కొన్ని యూనిట్లు పూర్తిగా మూతపడ్డాయి. ఫలితంగా దేశంలోని ప్రధాన గాజు తయారీ కేంద్రాల్లో ఉత్పత్తి ఏకంగా 40 శాతం పడిపోయింది. ఫలితంగా ఖాళీ సీసాల ధరలు 20శాతం వరకు పెరిగాయి. ఈ అదనపు భారాన్ని భరించలేక పోతున్నామని.. వెంటనే మద్యం ధరలు పెంచాలని డిస్టిలరీ యాజమా న్యాలు ప్రభుత్వాన్ని కోరాయి. ఇటీవల ఎక్సైజ్ శాఖ అధికారులను కలిసిన తయారీదారులు మద్యం ధరలను 12- 15శాతం వరకు పెంచాలని వినతి పత్రం కూడా సమర్పించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ధరల పెంపునకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన ప్రభుత్వం.. ఓ రిటైర్డ్ జడ్జితో కూడిన జ్యుడీషియల్ కమిటీని నియమించింది. ఆ కమిటీ ధరల పెంపు అంశాన్ని లోతుగా పరిశీలిస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, మద్యం తయారీ సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం ధరలు పెంపు ఖాయంగానే కనిపిస్తోంది. అయితే, మద్యం పెంపును అయిదు స్లాబులుగా విభజించి అమలు చేసే అవకాశముంది. బాటిల్ సైజ్ (90 ఎంఎల్/ 180 ఎంఎల్/ 375ఎంఎల్/ 750 ఎంఎల్), బ్రాండ్/ ప్రైస్ రేంజ్ స్లాబ్ (లో కాస్ట్ లిక్కర్, మిడ్ రేంజ్, ప్రీమియం బ్రాండ్స్), ట్యాక్స్ స్లాబ్ స్ట్రక్చర్‌ని ఆధారంగా చేసుకుని ధరల పెంపునకు కసరత్తు జరుగుతోంది. రిటైర్డ్






# వరల్డ్ వైడ్ ఐదు భాషల్లో 'ఎం4ఎం'

మోహన్ వడ్లపట్ల స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న సినిమా 'ఎం4ఎం'. ఉత్కంఠ భరితమైన హత్యా కథాంశంతో తెరకెక్కిన ఈ సినిమాలో అమెరికన్ నటి జో శర్మ, సాంబీత్ ఆచార్య కీలక పాత్రలను పోషించారు. ఈ థ్రిల్లర్ మూవీని ఐదు భాషల్లో మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తామని మోహన్ వడ్లపట్ల తెలిపారు. 'ఎం4ఎం' మూవీని యు.ఎస్.ఎ.కు చెందిన మ్యాక్ విన్ గ్రూప్‌తో కలిసి మోహన్ మీడియా క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. సినిమా పోస్టర్లుభారతదేశంలో 'ఎం4ఎం' సినిమాను పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ సంస్థ తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తోంది. ఉత్తర భారతంలో జెవిఇఎల్ ఎంటర్ టైన్ మెంట్స్, అమెరికాలో టెక్ ఫ్లిక్స్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థలు రిలీజ్ చేయబోతున్నాయి.'ఎం4ఎం సినిమా థియేట్రికల్ రిలీజ్ కంటే ముందే అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుందని, కాన్స్ ఫిలిమ్ ఫెస్టివల్ సందర్భంగా అక్కడ ప్రైవేట్ స్క్రీనింగ్ నిర్వహించామని, అలానే ముంబైలోనూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశామ'ని మోహన్ వడ్లపట్ల తెలిపారు. ఈ సినిమా నిమిత్తం తాను భారత్, అమెరికాలో విస్తృతంగా పర్యటించానని హీరోయిన్ జో శర్మ చెప్పారు.

